ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543

TELEPHONE: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సన్ బ్రాండ్

పూర్తి సస్యరక్షణకు సన్ బ్రాండ్ క్రిమి సంహారక మందు అను ఉపయోగించండి దొరుకు చోట్లు: మా డిపోలు అమలాపురం, భీమవరం, కోరుకొల్లు, విజయవాడ గుంటూరు, నర్సారావుపేట మరియు మాచెర్లలో కలవు. మరియు నర్సారావు జిల్లాలలో అన్నిచోట్ల దొరకును.

తయారు చేయువారు:
భానోదయ ఎంటర్ ప్రైజెస్ (ప్రై) లిమిటెడ్,
గాంధీనగరం — విజయవాడ-3, ఫోన్ 4083

దాళవ రైతులకు గొప్ప అవకాశం
సన్న కైకరు విత్తనములు

ఈ క్రింది చోట దొరకును:
సుంకర కుచేలరావు,
వణుకూరు గ్రామం,
బందరు రోడ్ (విజయవాడకు 9 మైళ్ళు)
విజయవాడ, ఫోన్ నెం. 7087.

సంపుటి 10 :: సంచిక 174 | విజయవాడ, డిసెంబర్ 27, 1969 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

బొంబాయిలో అధికారపక్షం కాంగ్రెసు మహాసభ ప్రారంభం

దారిద్ర్యం నిర్మూలనకు 'యుద్ధ' వ్యూహాన్ని రచించాలని ప్రధాని ఇందిరా గాంధీ ఉద్బోధ

ఏర్పాట్లను తారుమారు చేసిన కార్యకర్తల వెల్లువ

బొంబాయి డిసెంబర్ 26 — నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైన అధికార కాంగ్రెసు మహాసభకు 25 వేల మొదలుకొని 28 వేల వరకు దెబ్బగేజు. కార్యకర్తలు హాజరు కావడంతో వారికి వసతి సమకూర్చడానికి అహ్వాన సంఘంవారు చేసిన ఏర్పాట్లు తారుమారైనాయి.

అహ్వాన సంఘం వారు 10 000 మందికి సరిపోగల ఏర్పాట్లు మాత్రమే చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ వి. వి. గిరి, శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగాలకు చేసిన ఏర్పాటుతో ఏదోవిధంగా సర్దుకోవాలని దెబ్బగేజుకు విజ్ఞప్తి చేశారు.

చేతిలో గాజు ఇబ్బందులు తొలగించడానికి ప్రయత్నాలు జరిగాయనవని వారు హామీ ఇచ్చారు.

కలిమిలిములకు విలయమైన తీ మహానగరంలో ఏ లక్ష్యంతో సమావేశాలు ప్రేరేపితులై సమాశమైనారో దాని కొనసాగించుకు కొంచెం అవకాశం కలిగి నా సహించాలని దెబ్బగేజుకు శ్రీ జగ్‌జీవన్ ఉద్బోధించారు.

శ్రీ కె. హనుమంతయ్య

బొంబాయి డిసెంబర్ 26 — కిందటి నెలలో ఢిల్లీలో జరిగిన ఎ. ఐ. సి. సి. రిజర్వేషన్ సమావేశానికి అస్వస్థతవల్ల హాజరుకాలేకపోయిన మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య అధికారపక్షం కాంగ్రెసు మహాసభలు పాల్గొనడానికి నిన్న ఇక్కడికి వచ్చారు.

కేంద్ర మంత్రివర్గంలో చేరిగలరని భావిస్తున్న శ్రీ హనుమంతయ్య నిరసనా సంస్కృతిలో సంఘం అధ్యక్షుడు ఎదుర్కొంటున్న సమస్యలు తప్పకుండా ఇబ్బందులు కలిగించడానికి అభ్యర్థి సంఘటనాలు చేసిన ఏర్పాట్లు కాలమారైనాయి.

అహ్వాన సంఘం వారు 10 000 మందికి సరిపోగల ఏర్పాట్లు మాత్రమే చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ వి. వి. గిరి, శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగాలకు చేసిన ఏర్పాటుతో ఏదోవిధంగా సర్దుకోవాలని దెబ్బగేజుకు విజ్ఞప్తి చేశారు.

చేతిలో గాజు ఇబ్బందులు తొలగించడానికి ప్రయత్నాలు జరిగాయనవని వారు హామీ ఇచ్చారు.

కలిమిలిములకు విలయమైన తీ మహానగరంలో ఏ లక్ష్యంతో సమావేశాలు ప్రేరేపితులై సమాశమైనారో దాని కొనసాగించుకు కొంచెం అవకాశం కలిగి నా సహించాలని దెబ్బగేజుకు శ్రీ జగ్‌జీవన్ ఉద్బోధించారు.

సమాజంలో అసమానతలను తొలగించే అహింసాత్మక సాంఘిక విప్లవం తేవాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

పార్టీ చీలికకు సిండికేట్ నాయకులే కారణమని శ్రీ చవాన్ విమర్శ

అజాద్‌నగర్, డిసెంబర్ 26 —

బొంబాయి మహాసభతో దేశ చరిత్రలో నూతనశకారంభం జరిగినట్టు అధికార పక్షం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు.

దారిద్ర్యం, అసమానత, వెనుకబడినతనంపై జరిగే మహా సంగ్రామానికి యుద్ధ ప్రాతిపదికపై ఏడకాలను సిద్ధం చేయాలని ప్రధాని కోరారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ చవాన్ కాంగ్రెసు విషయ నిర్ణయ సభలో మాట్లాడుతూ సిండికేట్ నాయకులు కాంగ్రెసును ఒక ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా చేయాలని ప్రయత్నించారని విమర్శించారు.

పేదవాళ్ళ వంటిళ్లు వండేమాతరం వినాదాలు చేస్తుండగా అధికారపక్ష కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశం నేటి ఉదయం ప్రారంభమయింది.

అర్థరాత్రి తర్వాత ఏర్పాటు చేసిన వేదికపై కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ జగ్‌జీవన్‌రామ్, కార్యకారి అధ్యక్షులు శ్రీ వి. సుబ్రహ్మణ్యం, ప్రధాని ఇందిరా గాంధీ, శ్రీ వై. బి. చవాన్, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, శ్రీ ఎం. కె. కేశవత్రిలం, శ్రీ వసంతరావు పాటిల్ కాంగ్రెసు కార్యవర్గులు శ్రీ బహుగుణ డాక్టర్ ఎస్. డి. శర్మ వున్నారు.

వేదికపైన మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలున్నాయి.

ఎ. ఐ. సి. సి. సభ్యులకు ఉద్దేశించిన విభాగంలో నేటి ఉదయం 10—15 గంటలకు కొంతవరకే ఖాళీలున్నవి. ఇతర విభాగాలలో సంఖ్య కిక్కిరిసి వున్నాయి.

ప్రత్యేక ఆహ్వానితులుగా కార్మికులు

మేధావులు విద్యావేత్తలు సభా కార్యక్రమాలను తిలకిస్తున్నారు.

ప్రేక్షకులలో అధికసంఖ్యలో స్త్రీలు వున్నారు

వేదికపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ. కార్యకారి అధ్యక్షుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం కనిపించగానే జన సందోహం పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ జగ్‌జీవన్‌రామ్ వచ్చినప్పుడు కూడా ఎడతెగని సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

అధ్యక్ష పదవి స్వీకారం

శ్రీ జగ్‌జీవన్‌రామ్ కార్యకారి అధ్యక్షుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం నుండి కాంగ్రెసు అధ్యక్ష పదవిని ప్రతిజ్ఞపూర్వక సుదీర్ఘ హర్షధ్వానాల మధ్య స్వీకరించారు.

జగ్‌జీవన్‌రామ్ ప్రసంగం

దారిద్ర్యం, దోపిడీకి వ్యతిరేకంగా తన పార్టీ విధానమేమిటో పోరాటాన్ని కొనసాగిస్తున్నదని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో తొలి ప్రసంగాన్ని చేస్తూ కాంగ్రెసు అధ్యక్షులు. పార్టీ వాదులకు తమవ్యాఖ్యలు ఏమిటో పూర్తిగా తెలుసుకోవాలిఅన్నారు. ప్రజలకు సుఖవంతమైన జీవితం లభించే పరిస్థితి నాయకులు నిర్మించవలసి ఉన్నదన్నారు.

కాంగ్రెసు వాదులు ఉదాసీనత వహించారని, దేశాన్ని సోషలిజం వైపుకు నడిపించలేకపోతే ఇటీవల జరిగిన, అయిదు నెలలుగా జరిగిన సంఘటనలు అస్థిరతకు కారణమవుతాయని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హెచ్చరించారు.

వాయకత్వం చూపించిన దారిలో పయనించడానికి యువతరం సిద్ధంగా వున్నదని అయితే ఈ విషయంలో జాప్యం జరగడానికి వారు అంగీకరించరని అన్నారు.

పారిశ్రామిక రంగాలలో ఒక పరిష్కార మార్గమని ఉత్పత్తి సహకార్యక్షేత్రం ఉత్పత్తి చేసేవారికి చెందాలని అన్నారు.

జాతీయ ఉత్పత్తి పెంచిన తరువాత పంపిణీ విషయంలో జాగ్రత్తగా వుండగలమని చెప్పే వారివలన "అర్థరహితమని" అయన నిరసించారు.

పేదలకు కనీస అవసరాలను సమకూర్చడం ఎంతో ప్రాధాన్యంగల సమస్య అని అయన అన్నారు.

[illegible] నిర్మాణం యాంత్రిక దృక్పథంతో చేయరాదని.

భారతీయులారా మేలుకోండి అని పిలుపునిచ్చారు. కొంత త్యాగం చేయాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ప్రజలలోపాటు నాయకులు పుంజుకుంటూ. వారికి నాయకత్వం వహిస్తూ, ప్రజల లక్ష్యాలకు రూపం యివ్వాలని లేకపోతే కొన్నిసార్లే నాయకులపై ఎత్తిచెప్పడం అనేది మానికి దోహదంచేసే సమయం చెయుంద గలరని, అయితే అటి ఎప్పటికీ ఎమిత వ్యవస్థ నాశనంకాగల ప్రమాదం వున్నదని శ్రీ జగజీవన్‌రామ్ హెచ్చరించారు

అటి విప్లవంతో సమాజంలోని చెడులో పాటు మంచికూడా నాశనం కాగలదని అన్నారు.

కాంగ్రెసు పార్టీని పూర్తిగా మార్చడం ద్వారా అట్టి దుస్సంఘటన, దుష్పరిణామాలు నివారించవచ్చునని అయనఅన్నారు

విప్లవ దృక్పథం

దేశం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి విప్లవాత్మక

(మిగతా 2 వ పేజీలో)

పన్నుల వ్యవస్థలో సమగ్రమైన మార్పులు, నగరాల ఆస్తులపై పరిమితి

అధికార పక్షం కాంగ్రెసు ఆర్థిక తీర్మానం ముసాయిదాకు వర్కింగ్ కమిటీ ఆమోదం

బొంబాయి, డిసెంబర్ 26 —

పన్నుల వ్యవస్థలో సమగ్రమైన మార్పులను తీసుకువస్తూ, నగరాలలోని ఆస్తులపై పరిమితి విధించే ప్రతిపాదన గల ఆర్థిక విధానంపై తీర్మానం ముసాయిదాను అధికార పక్షం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిన్న రాత్రి 1—30 గంటలకు ముగిసిన సమావేశంలో రూపొందించినది.

ఎగుమతి రంగాన్ని విస్తరించ చేయాలని దిగుమతుల వ్యాపారాన్ని వెంటనే ప్రభుత్వం జాతీయం చేయాలని, క్రమంగా ఎగుమతుల వాణిజ్యాన్ని కూడ జాతీయం చేయాలని ముసాయిదా తీర్మానంలో సూచించింది.

పరపతి, పదుపాయాలు

పరపతి పదుపాయాలకు అస్తి ప్రాతిపదిక కాదనీ, నిన్నటి రైతులకు హెచ్చుగా ఋణ పదుపాయం కలుగజేయాలనీ కూడ ఆర్థిక విధానానికి సంబంధించిన ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నారు

[illegible] కమిటీ సమావేశం [illegible] దృష్టిలో ఉంచుకుని [illegible]

అయితే పరపతి కలుగజేయడానికి కొత్త ప్రాతిపదిక ఏమిటి అనేది ప్రభుత్వం నిర్ణయించాలని పేర్కొనడం జరిగింది. ఆర్థిక విధానాలపై ముసాయిదా తీర్మానానికి తుదిరూపు ఇచ్చేందుకు వర్కింగ్ కమిటీ దాదాపు నాలుగు గంటలపేపు చర్చలు జరిపింది.

తరువాత రాజకీయ తీర్మానంపై చర్చ జరిగింది

రాజకీయ తీర్మానంపై చర్చ అసంపూర్తిగా ముగిసినది.

శ్రీ నిజలింగప్ప తొలగింపు

న్యూఢిల్లీ ఎ. ఐ. సి. సి. రిజర్వేషన్ మహాసభలో కాంగ్రెసు అధ్యక్షపదవి నుంచి శ్రీ నిజలింగప్పను తొలగిస్తూ గైకొన్న తీర్మాన రాజకీయ తీర్మానంలో ప్రతిపాదించి ఆ నిర్ణయాన్ని ఆమోదిస్తున్నట్టు పేర్కొన్నారు

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశం ముగిసిన తరువాత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ బహుగుణతో సంప్రతింపులు జరిపారు.

ఆర్థిక తీర్మానాన్ని శ్రీ టి. టి. కృష్ణమాచారి, వర్కింగ్ కమిటీ వియంగంతర్గ్ సమర్పించిన ఒప్పేశం ప్రాతిపదికపై రూపొందించినట్టు తెలుస్తున్నది.

శ్రీ శర్మ వివరణ

1970—71 ఆర్థిక సంవత్సరంలో అమలు జరిపే విధానాలను ఆర్థిక తీర్మానంలో పేర్కొనడం జరగగలదని అధికారపక్షం కాంగ్రెసు కార్యదర్శి డాక్టర్ ఎస్. డి. శర్మ పేర్కొన్నారు.

పల్లెలకు (అదు సంవత్సరాలలోపు) పోషకాహారం సమకూర్చే పథకాన్ని కూడా అమలు జరుపు తారని అయన అన్నారు, ఇందుకు సారీ 300 నుంచి 400 కోట్లు వ్యయం కాగలదు.

భూ సంస్కరణల అమలుకు ట్రిబ్యునల్స్

భూ సంస్కరణల అమలు సందర్భంలో తలయెత్తే వివాదాలను పరిష్కరించడానికి ట్రిబ్యునల్సును నియమించాలని అధికార పక్షం కాంగ్రెసు ఆర్థిక తీర్మానం ముసాయిదాలో పేర్కొన్నారు.

గ్రామాలకు మంచినీటి సదుపాయాలు

నాలవ ప్రణాళికాంతానికి గ్రామీణ ప్రాంతంలో మంచినీటి వదుపాయం కలుగజేయాలని ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నారు

ముసాయిదా తీర్మానం దాదాపు 12 పేజీలున్నది శ్రీ మాలవీయ నాయకత్వాన ఏర్పాటు చేసిన ఆర్థిక నిపుణుల బృందం నివేదిక ప్రాతిపదికపై ముసాయిదా తీర్మానాన్ని రూపొందించారు.

తీర్మానానికి ప్రధాని ఆమోదం

కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బహుగుణతో నేటి ఉదయం ప్రధాని సంప్రతించిన తరువాత ఆర్థిక తీర్మానం

(మిగతా 2 వ పేజీలో)

"దారిద్ర్య నిర్మూలన కృషిలో జాతిని ఉత్తేజితం చేయగల పతాకం"

కాంగ్రెసు జెండా ఆవిష్కరిస్తూ శ్రీ జగ్జీవన్‌రాం అభివర్ణన

అజాద్‌మైదాన్, డిసెంబర్ 26 —

బ్రిటిష్ దాసత్వం నుంచి విముక్తికోసం లక్షలాది భారతీయులను పోరాడడానికి ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని యిచ్చిన కాంగ్రెసు పతాక దారిద్ర్యం నిర్మూలనకు తిరిగి జాతిని ఉత్సాహపరచగలదని అధికారపక్షం కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు పేర్కొన్నారు.

కాంగ్రెసు 73 వ మహాసభ ప్రారంభ సమయంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ కాంగ్రెసు పతాకాన్ని ఆవిష్కరిస్తూ, ప్రజల అభ్యుదయానికి జరిగేపోరాటంలో మరింత ఉత్సాహాన్ని యివలవిపుంటుందని అన్నారు.

మహాత్మా గాంధీ చూపించిన అహింసాయుత మార్గంలో సామ్యవాద కాంతియుత పద్ధతుల ద్వారా మహత్తరమైన సాంఘిక పరివర్తనం తెచ్చుకోవడం ద్వారా భారతదేశం ప్రపంచానికి మార్గదర్శి అవగలదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

కవితా ధోరణిలో ఆయన ప్రసంగిస్తూ, ఒక వంద సుందరమైన భవంతులు, మరొకవంద వాళ్ళకు, ఎందుకు, దరిద్రులకు నివాసమైన పూరిగుడిసెలు. ఆ గుడిసెలలో ఎముకలుకొరికే చలిలో గడగడ వణికిపోతూ రాత్రుల్ని గడిపే స్త్రీలు పుంటున్నారని అన్నారు.

సోషలిస్టు సంక్షేమ సమాజం

అహింసాయుత పద్ధతుల ద్వారా ప్రజాస్వామ్య సోషలిస్టు సంక్షేమ సమాజం అవతరణకు కలలుకన్న కోటాను కోట్ల ప్రజల సమక్షంలో శ్రీమతి ఇందిరాగాంధీ నూతన శకం ఆరంభం కాగలదని. దారిద్ర్యానికి వ్యతిరేకంగా ప్రజలకు పోరాటం విజయవంతమగలదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ హిందీలో ప్రసంగిస్తూ అన్నారు.

అసమానతలు

ధనికులకు, పేదలకు మధ్య వ్యత్యాసం పెరుగుతున్నదని, దానిని తగ్గించవలసిన అవసరముందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.



అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఆవిష్కరించారు

దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని పోరాటాన్ని నడిపిన పార్టీ నాయకులకు అయిన బాధ్యతలున్నాయి.

ఇప్పుడు పాత ప్రజల ఆర్థిక విముక్తి నాయకత్వం వహించగలదనే విశ్వాసాన్ని అయన ప్రకటించారు.

పతాకావిష్కరణ ముందుగా నిర్ణయించిన కార్యక్రమంకంటే ఆయిదు నిమిషాలు ఆలస్యంగా జరిగింది శ్రీ జగ్‌జీవన్‌రామ్ పతాకావిష్కరణకు వస్తున్నప్పుడు దారిలో పెక్కు ప్రాంతాలలో ఆయనను సన్నిహితులు ఆయనను ఆపివేసి ప్రేమతో పలకరించారు.

1,200 మంది సేవాదళ వలంటీర్లు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు గౌరవ వందనం సమర్పించారు. సేవాదళం ఎలంటీర్ల దాదాపు 400 మంది స్త్రీలు వున్నారు.

ఎదుటి పక్షం దూషణలకు మనముకోపోద్రిక్తులంకారాదు

బొంబాయి కాంగ్రెసులో సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

అజాద్‌నగర్ డిసెంబర్ 26 — అధికారపక్షం కాంగ్రెసు కార్యకారి అధ్యక్షులు శ్రీ వి. సుబ్రహ్మణ్యం వేదికపై ప్రారంభమైన పార్టీ మహాసభ సందర్భంలో మాట్లాడుతూ, గాంధీనగర్ మహాసభలో ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపై కురిపించిన వ్యక్తిగత దూషణ తిరస్కార వైఖరికి కోపోద్రిక్తులు కారాదని ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

విషయ నిర్ణయ సంఘ సమావేశంలో తన వీడ్కోలు ప్రసంగంచేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇలా ఉద్బోధించారు

"కామ్రేడ్స్ మధ్య అభిప్రాయభేదాలు పొడసూపడం, వారి మధ్య విభేదాలు కావడం సర్వసాధారణం. సహజమైన విషయం గనుక ఇట్టి పరిణామాలు ఎన్నో జరిగాయి. కాని, అంతమాత్రంచేత ఒకప్పుడు తాము నాయకులుగా ఎన్నుకొన్న వ్యక్తిపై, మన గొప్పదేశానికి ప్రధానిగా వున్న వారిపై వ్యక్తిగత దూషణ తిరస్కారాలను కురిపించడం దురదృష్టకరం శోచనీయం.

"కాని, దూషణలను దూషణలతో ప్రతిఘటించడంలో ఎవరైనా సమగ్రుడు కావడం శోచనీయం కాదు. ప్రజలను వ్యభిచేసికొనడమేకాక, హానికరం కూడా కాగలదు. ఇటి దూషణ రాజకీయాలు ఉద్యమించకు తప్పక హాని కలిగించగలవు

మనపై ఎదుటి ఎత్తివారు చేసిన ఆరోపణలకు, విమర్శలకు మనము కోపోద్రిక్తులమై ఎదురు నిందలు మోపడంలో విజ్ఞత కాదు. దేశం ఎదుర్కొంటున్న మహత్తర, క్లిష్టమైన సమస్యలను కేంద్రీకరించవలసిన పార్టీ భవిష్యత్తు అయినా దాని ఎజండాపైనే ఆధారపడి వుంటుంది. మనము ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయ వివాదాలలో అనుకూలం కాదు. మనం లక్ష్యాన్ని సాంఘిక ఆర్థికాలను సాధించడానికి నిర్మాణమైన కార్యక్రమాలను రూపొందించడంలో, విప్లవమైన ఆలోచనా ధోరణి కలిగించడంలో ఈ మహాసభ మార్గదర్శి కావాలి"

విప్లవ దృక్పథం

(మిగతా 2 వ పేజీలో)

మీవేవండి... మీకు అవందం ఇచ్చేవండి!

ఎంతో మృదువైన, ఎంతో ఊరబ గూర్చే. వర్జీనియా పొగాకుల మేలైన మిశ్రమం.

ఎస్క్వైర్

పిల్టరు సిగరెట్లు

ఎస్క్వైర్ త్రాగండి, విదేశ ద్రవ్యం ఆదాచేయండి.
విదేశ ద్రవ్యపు టాదాయే విదేశ ద్రవ్యపు టార్జన.

55 పై
10 కి



గోల్డెన్ టొబాకో కం.,
ప్రైవేట్ లి., బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి
పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

1969 డిసెంబర్ 27 శనివారం
శ్రీ విశ్వావసు సంవత్సర మార్గశిర బ॥ చవితి
తిథి: పూర్తి ఆశ్లేష: పూర్తి
వర్జ్యం: సా॥ 6-51 నుంచి 8-39 వరకు

• • •

1969 డిసెంబర్ 28 ఆదివారం
శ్రీ విశ్వావసు సంవత్సర మార్గశిర బ॥ చవితి
తిథి: ఉ॥ 9-07 ఆశ్లేష ఉ॥ 7-30
వర్జ్యం: రా॥ 9-01 నుంచి 10.49 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కొత్త కాంగ్రెస్ మహాసభ

అహమ్మదాబాదులో పాత కాంగ్రెస్ మహాసభ ముగిసింది. బొంబాయిలో కొత్త కాంగ్రెస్ మహాసభ ప్రారంభమైంది. చిత్రం ఏమిటంటే వారు వీరు కూడా తమ మహాసభలను 73 వ కాంగ్రెస్ మహాసభలుగానే చెప్పుకుంటున్నారు.

అహమ్మదాబాదులో మహాసభ ఆశించిన దానికంటె జయప్రదంగా జరిగింది. దానికి మూడు రాష్ట్రాలలో తప్ప ప్రభుత్వాల అండదండలు లేవు కేంద్రంలో అధికారం పీఠాలను అలంకరించిన మంత్రివర్యులెవ్వరూ హాజరు కాలేదు. అయినా, సాధారణంగా జరిగే కాంగ్రెస్ మహాసభలకు తీసిపోని విధంగా అది ప్రజా సందోహాన్ని ఆకర్షించగలిగింది ఇంతకుపూర్వం జరిగిన 72 మహాసభలకు, దానికి తేడా లేదనే అనిపించింది.

మరి బొంబాయి మహాసభ? అది కేంద్రంలో అధికారంలో వున్న ప్రభుత్వం ఆధ్వర్యాన జరుగుతున్నది. అందుచేత అది అహమ్మదాబాదు సభ కంటె రెండింతలు, మూడింతలుగా జనసందోహాన్ని ఆకర్షించినా ఆశ్చర్యం లేదు. అంతేకాక బొంబాయి వంటి మహానగరంలో జరుగుతున్నందున ఎన్ని లక్షల మందినైనా నిమిషాలమీద సమీకరించవచ్చు.

ఏ మహాసభ ఎంత అట్టహాసంగా జరిగిందనే దాన్నిబట్టి కాంగ్రెసు బలాన్ని అంచనా వేయడం పొరబాటే కావచ్చు. కాంగ్రెసు మహాసభ అనగానే ప్రేక్షక జనం విరగబడి రావడం మనదేశంలో పరిపాటే. 1962-1967 సంవత్సరాల మధ్యకాలంలో కూడా కాంగ్రెస్ మహాసభల ఆకర్షణ తగ్గిన దాఖలా లేదు. అవి ఎప్పటివలెనే జరిగాయి అయినా, వాటి అట్టహాసం 1967 జనరల్ ఎన్నికలలో సగానికి సగం రాష్ట్రాలలో కాంగ్రెస్‌ను పరాజయి పరంపరనుంచి రక్షించలేకపోయింది. ఈ సందర్భంలో ఈ విషయాన్ని గుర్తుంచుకోవడం అవసరం.

అంతకంటె ముఖ్యమైంది పాత కాంగ్రెసు గాని, కొత్త కాంగ్రెసు గాని ఏమి చేయబోతున్నాయన్నది. చీలిక సంభవించినకొత్తలో పాత కాంగ్రెసు కొత్తదానితో సోషలిస్టు వినాదాలు చేయడంలో పోటీపడింది. అయితే. దానిలోని తప్పిదాన్ని గ్రహించడంవల్లకావచ్చు అది అహమ్మదాబాదు మహాసభ సందర్భంగా కొంత తగ్గు స్వరంతో తన సోషలిస్టు వినాదాలను చేసింది. ఆ మేరకు దాని నిజాయితీని మెచ్చుకోవలసిందే.

కొత్త కాంగ్రెసు అలా కాదు. ఇంచుమించుగా కమ్యూనిజంను తలపించే తీవ్ర వాద వినాదాలను అది చేస్తున్నది. కమ్యూనిస్టులతో కలిస్తే తప్పేమిటని తాత్కాలికాధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం ఆ మధ్య ప్రశ్నించారు. కమ్యూనిస్టులకు, తమకు పద్ధతుల (మెథడ్స్) లోనే తేడా అని ప్రధాని వర్గం వారు చెబుతున్నారు. అయినప్పుడు వారు తమ విధానాన్ని సోషలిజమేనని అనడం దేనికి? "డెమొక్రాటిక్ కమ్యూనిజం" అని చెప్పుకోవచ్చుగదా?

బొంబాయి మహాసభతో దేశంలో ఒక నవ శకం ప్రారంభంకాగలదని కూడా కొత్త కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేస్తున్నారు. ఆ నవ శకం ఏ రూపంలో అవతరిస్తుందో స్పష్టం కావడంలేదు. ఎప్పుడు అవతరిస్తుందో అంతకంటె స్పష్టం కావడంలేదు. దేశంలో యాభై కోట్లకు పైబడిన జనాభా వున్నారు ఈ సంఖ్య ఇంకా ఆందోళనకరమైన విధంగా పెరిగిపోతూనే వున్నది. ఇంత జనానికి దాలిన్నం తగా తిండి, గుడ్డ, వసతి మొదలైన ప్రాథమికావసరాలను సమకూర్చడాన్ని మించిన సోషలిజం మరేమున్నది? అది సాధించిననాడుగదా నవ శకోదయం? అదిఎన్నాళ్ళలో జరగబోతున్నది?

కీలక పరిశ్రమలను జాతీయం చేయడం, ప్రభుత్వ రంగాన్ని విస్తరించడం తమ ఆశయమని ప్రధాని వర్గంవారు చెబుతున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగంలో కొన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడి జరిగింది. అనేక పరిశ్రమలు నెలకొన్నాయి అవి నడుస్తున్న తీరు చూడగా, వాటి లాభసాటి దనాన్ని - ప్రాపిట బిలిటీని - చూడగా మరింతగా ప్రభుత్వరంగం విస్తరణ అనేవరికి ఆందోళన కలగవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇంతవరకు జాతీయంచేసిన, కొత్తగా నెలకొల్పిన ప్రభుత్వరంగ పరిశ్రమలను సమర్థంగా, అధికోత్పత్తి కరంగా, లాభసాటిగా నిర్వహించడం చేతకాని ప్రభుత్వం కొత్తగా ప్రభుత్వరంగ విస్తరణకు పూనుకుని నిర్వహించగలదా? ఈ అనుమానం ప్రజలకు కలగడం సహజమేకదా?

ఒకవంక మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అంటున్నారు. మరొకవంక పూర్తి సోషలిజం అంటున్నారు. దానికి దీనికి లంగరు ఎక్కడ అందుతుందో తెలియడం లేదు. పూర్తిగా కమ్యూనిస్టు వ్యవస్థ అయితే, మొత్తం పరిశ్రమలను, వ్యాపారాలను ప్రభుత్వమే నిర్వహించాలి, దాని దారి వేరు. అలాకాక, ప్రయివేట్ రంగాన్నికూడా అనుమతించిన తర్వాత, అది చిన్నాభిన్నమైపోయే ఆర్థిక చర్యలను గైకొనడం ఏమి వివేకమో అర్థంకావడం లేదు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలోని రెండు రంగాలలో ఒకరంగాన్ని అణగద్రొక్కి, మరొకరంగం విస్తరణకు పూనుకొనడం మొత్తం ఆర్థిక వ్యవస్థనే భగ్నంచేయదా? బొంబాయి మహాసభ ఆమోదించనున్న ఆర్థిక తీర్మానానికి ఆధారభూతమైన మాలవీయ కమిటీ సూచనలు ఈ ప్రమాదానికే దారితీయగలవిగా వున్నాయి.

ఏ సోషలిజమైనా సంపదను ప్రజలకు పంచిపెట్టేదిగా వుండాలి. దారిద్ర్యాన్ని పంచిపెట్టడం దాని ఆశయం కాదు. కొత్త కాంగ్రెసు చేస్తున్న సోషలిస్టు తీవ్ర వినాదాలు దారిద్ర్యాన్ని పంచిపెట్టేవిగానే వున్నాయి.

అయితే, ఇది కూడా ఒకరాజకీయపు ఎత్తుగడేకావచ్చు అధిక సంఖ్యాకులు దుర్భర దారిద్ర్యంలో గడుపుతున్న దేశంలో తీవ్రవాద వినాదాలకు ఆకర్షణ తప్పకుండా వుంటుంది. ఈ ఆకర్షణను పొందడమే కొత్త కాంగ్రెసు నాయకుల ఆశయమని కనిపిస్తూనే వున్నది. ఆకర్షవంతమైన వివాదాలు కాదు కావలసింది; దేశంలో సంపద ఏ విధంగా పెరుగుతుంది? ఆ సంపదను ఏ విధంగా కోటానుకోట్ల ప్రజలకు సమాన విప్పత్తిలో పంచిపెట్టాలి? అందుకు అనుసరించవలసిన మార్గాలేమిటి? ఇవే ముఖ్య ప్రశ్నలు.

హాస్యరసికుడు

పోలీసులు

'పోలీసు' అనే మాటలో వున్న గౌరవం దర్జాహోదా 'రక్షకభటుడు' అనే తెలుగు తర్జుమాకొరకు. పోలీసువారన గానే సొసైటీలో కొంత భయమూ భక్తీనూ-దేవుడి తరువాత అ మాత్రం యీ మాత్రం లియనదేవి ప్రజలు పోలీసువారంటేనే

తెల్లవాడు రాజ్యం చేసినన్నాళ్ళు 'పోలీసు' వారి బావుటా యూనియన్ జాక్‌తోపాటు ఎగిరింది. స్వాతంత్ర్యోద్యమంలో అంటె బ్రిటిష్ పాలకులకీ, భారతీయులకీ జరిగిన పోరాటంలో పోలీసువారు దాలా ప్రముఖపాత్ర వహించారు. అవి వారిడ్యూటీ-పోలీసువారి లాఠీదెబ్బలను ఆ రోజుల్లో ఫ్రీడమ్‌ఫైటర్లు స్వీకరించి ప్రజలు తెల్లవారు మధ్య పుట్టి ఎడం అలా పెరుగుతూనేవుంది. అధికారులకూ సామాన్య ప్రజలకు మధ్య కొంత బెంగ సరి అవసరమే- కాని వారూ వీరూను యేకమయే తరుణ ఇరు కాలంలో పద్నాలుగు పోలీసు కాలిలో లాఠీదెబ్బ పడినిస్తుంది.

ప్రజలని వారు నేరస్థులవలెనూ వారిని ప్రజలు భయంకరులూ రాక్షసులవలెనూ భావించడం మానిపోలేదు.

పోలీసులు సొసైటీలోని బలమైన వర్గాలకు రక్షకులు అనే భావనకూడా జీవంలో పాదుకొని వుంది. సామాన్య ప్రజల ఆస్తిపాస్తులు వారి కష్టసుఖాలతోనూ నిమిత్తం లేని జాతి పోలీసు జాతి అని ఒక అభిప్రాయం ఉంది. పోలీసువారితో స్నేహం విస్తుతో చెలగాటం, కొరివితో తలగోక్కోవటం అని కూడా కొందరు భావిస్తారు.

కమ్యూనిస్టులలో 'మా వూరు హెడ్‌కానిస్టేబిల్ కాంగ్రెసువాడు ఎప్పుడు బదిలీ చేస్తాడు' అని గిరిజాలు బండిదాసు వల్లిస్తారు. దేశంలో పరిస్థితి అప్పటికి యిప్పటికి అలానేవుంది.

ఎక్కువగా తమపట్ల తక్కువగా ప్రజల అభిమానాన్ని సంపాదించి ఉద్యోగి పోలీసు. పోలీసు ఎవరంటే మన మంతా నిద్రపోతున్నపుడు అతను మేలుకొని వుంటాడు...ఎవరికోసం? మనకోసం - దొంగ కూడా మేలుకొనివుంటాడు.. హంతకుడు. దుర్మార్గుడు అంతా మేలుకునే వుంటారు. దొంగ వ్యాపారస్తులు సంఘద్రోహులు గూండాలు, రౌడీలు మేల్కొనే వుంటారు. కాని పోలీసు మన సొసైటికి మూడో కన్ను-ఈ మూడో కన్ను ఎప్పుడూ తెరచుకునే వుంటుంది.

అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, దారుణాలు జరిగినప్పుడు ఈ మూడో కన్ను మూసుకుని వుంటే ఇవి మహా ప్రమాదాన్ని సూచిస్తుంది. పోలీసువారు ప్రమత్తులై వుంటె అది సమాజానికి దేంజర్ సిగ్నల్? అందుచేత మూడో కన్ను ఎప్పుడూ తెరచుకుని వుండాల్సిందే.

— పురాణం

బొంబాయి మహాసభతో దేశ చరిత్రలో నూతన శకం

(1వ పేజీ తరువాయి)

మైన దృశ్యకావ్యం" అవసరమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ధనికులకు, పేదలకు మధ్య పెరుగుతున్న వ్యత్యాసం పెద్ద సమస్య అని ఆయన అన్నారు.

పనయిల కొరత వున్నప్పుడు రేషనింగ్‌ను ప్రవేశపెట్టినట్లు ధనికులకు, పేదలకుమధ్య పెద్దవ్యత్యాసం ఇప్పుడు వున్నదని, రేషనింగ్‌వంటి తీవ్రవర్యను గైకొనాలని ఆయన అన్నారు.

జాతీయ సంపద కనీస ఆదాయంకంటె తక్కువ ఆదాయంగల కుటుంబాలకు ఉద్యోగవసతి కలుగజేయడం నాణ్యతపరిజ్ఞానాన్ని పెంచడానికి పాటుపడడం కనీస కర్తవ్యం కీలకమైన విద్యాయాలను గైకొనాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

బొంబాయి మహాసభతో జాతీయ జీవితంలో నూతన శకం ఆరంభం కావాలని ఆయన అన్నారు.

పార్టీలో చీలిక

కాంగ్రెసు సంస్థలో "వ్యాధిగ్రస్తమైన అంగాన్ని తొలగించడం జరిగింది" ఈ నవ్య సంస్థ ఆరోగ్యానికి దోహదకరమని ఆయన అన్నారు.

ప్రధాని ఇందిరాగాంధి నాయకత్వాన పాత పద్ధతులు మరింత శక్తివిశ్వాసంతో ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ స్థాపనకు అయినిందాలని శ్రీజగ్‌జీవన్‌రామ్ అన్నారు.

విప్లవాత్మకమైన సోషలిస్టు కార్యక్రమం అమలు జరపాలని మొత్తం దేశంలోని ప్రజలు, పార్టీలోని సామాన్య కార్యకర్తలు కోరుతున్నారని ఆయన అన్నారు.

అయితే, వారితోపాటు ఎయ్యిం చి నాయకత్వం అవసరమని అన్నారు.

ప్రధాని ఇందిరా గాంధి అట్టి నాయకత్వాన్ని వహించగల్గారని, ప్రజలకు ఆమె పట్ల విశ్వాసం వున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసు సోషలిజాన్ని కొనసాగిస్తుందని ఇందుకు పెద్ద తీర్మానాలు చేసిందని. అయితే కావలసింది వాటిని అమలు పరచడమని ఆయన అన్నారు.

ప్రధాని ఇందిరా గాంధి ప్రసంగం

దేశాన్ని ఎదుర్కొంటున్న పెద్ద సవాళ్ళుగా పేదరికం, అసమానత, వెనుకబడినతనం ఎదుర్కోడానికి దేశ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అవసరమైన అండ విశ్వాసాన్ని బొంబాయి మహాసభ గడగజేయగలదనే ఆశాభావాన్ని ప్రధాని ఇందిరా గాంధి వ్యక్తపరచారు.

విషయ నిర్ణయ సభలో ప్రధాని ప్రసంగిస్తూ "మనం ఎదుర్కొనవలసివున్న మహా సంగ్రామంలో అనుసరించవలసివున్న వ్యూహం గురించి ఎక్కడెక్కడ రూపొందించుకొనడానికి ఇప్పుడు మనం యుద్ధరంగంలో వున్నాము" అని అన్నారు.

"విజయం మనదే అవుతుంది" అని ప్రధాని అన్నారు.

బొంబాయి మహాసభలు చారిత్రాత్మకమైనవిగా ప్రధాని అభివర్ణించారు.

ఆర్థిక తీర్మానం గురించి ప్రధాని ప్రస్తావించి. గతంలో కాంగ్రెసు మంచి తీర్మానాలు ఆమోదించినదని. అయితే వాటిలోనే అన్ని విషయాలను చేర్చడానికి ప్రయత్నించినట్లు అన్నారు. దాని ఎదుటంగా పార్టీ దాని ప్రభుత్వాలు అమలు జరపాలని భావించిన వాటి విషయంలో కూడా చిక్కులు వచ్చాయని అన్నారు.

"ఈ వ్యాయం త్వరలో అమలు జరిపే అభిలషిస్తున్నాను. ప్రస్తుతపు కార్యక్రమంకూడా విస్తృత ప్రాతిపదికపై అమలు జరిపేదిగా కూడా వుండాలి" అని ప్రధాని అన్నారు.

"మేము చయపిండ వలసిన గమ్యం గురించి మేము అభిప్రాయం తెలుసుకొనాం. ప్రజలలో అధిక సంఖ్యాకుల పాల్గొనడానికి అనుగుణంగా స్పష్టమైన కార్యక్రమాన్ని ఇవ్వడంకూడా జరగాలి"అని ప్రధాని అన్నారు.

"ప్రజలు పాల్గొనవిధి ఎట్టి కార్యక్రమం విజయవంతం కావాలన్నారు.

"ప్రస్తుత కర్తవ్యం ప్రజలలో ఉత్సాహాన్ని కలుగజేయడంగాను, ఆ ఉత్సాహాన్ని కృతనిశ్చయంగాను, క్రమశిక్షణగాను మార్చడం" అని ప్రధాని అన్నారు.

ఎవరు పొరపాటు చేశారు, ఎవరు సక్రమంగా వ్యవహరించారు అనే విషయంతో కాలం వృధాచేయవద్దని. గతంలో తప్పులకు ఎవరిని నిందించాలని ఆలోచించవద్దని ప్రధాని అన్నారు.

పరస్పరం నిందించుకోవడం వలన ప్రయోజనంలేదని ఆమె అన్నారు.

సమస్యలవల్ల హడావుడిగా, ఓర్పుతో నిర్మాణాత్మకంగా మనం వ్యవహరించుదాము.

"సక్రమమైన మార్గంలో ముందుకు, మున్ముందుకు ఎలా వెళ్ళగలమనే విషయం ఆలోచించుదాము" అని ప్రధాని అన్నారు.

సమాజంలో అసమానతలు, దారిద్ర్యం, అభివృద్ధి కార్యక్రమాన్ని కిష్టంచేసున్నయని, సాంఘిక ఉద్రిక్తతను పెంచుతున్నాయని ప్రధాని అన్నారు

ఈ అనర్థాలను ఎదుర్కొనడంలో ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతను స్వీకరించాలని ప్రధాని అన్నారు.

బలహీనమైనవారిపై వ్యయభారం పడాలని, స్వాతంత్ర్యం తమవారి గెల్చిన పనిమితో ప్రయోజనాలను పొందినవారు హెచ్చుభారాన్ని వహించవలసి వుంటుందని ప్రధాని అన్నారు.

సాంఘిక న్యాయం చేకూర్చే నందర్భంలో వనరుల సమీకరణ విషయం కూడ పార్టీ, ప్రభుత్వాలు ఆలోచించాలని ఆమె అన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వం ఒక్కటే చేయలేదని, ప్రజలు కూడ సహకరించి, తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని అన్నారు.

వనరులంటే ఆర్థిక వనరులు ఒక్కటే కాదని ఆమె అన్నారు.

శ్రీ చవాన్ ప్రసంగం

కాంగ్రెసు పార్టీ మతతత్వ శక్తులు నుంచి, కమ్యూనిస్టు శక్తులు నుంచి వేరు పడడమేగాకుండా మత శక్తులతో సిండికేట్ కాంగ్రెసు పొత్తు ద్వారా సెక్యులరిజానికి వస్తున్న ప్రమాదాన్ని కూడా అరికట్టాలని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ హెచ్చరించారు.

ఇదే దేశాన్ని ఎదుర్కొంటున్న పెద్ద సవాలని కొత్తగా ఆవిర్భవించిన కాంగ్రెసు సాహసంతో దీన్ని ఎదుర్కొనగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ చవాన్ అన్నారు.

విషయ నిర్ణయ సభలో శ్రీ చవాన్ మాట్లాడుతూ కాంగ్రెసులో చీలికను హర్షం వ్యక్తంచేస్తారు. మార్పును కోరే శక్తులకు మార్పును వ్యతిరేకించే శక్తులకు మధ్య సంఘర్షణగా అయిన అభివర్ణించారు.

పార్టీలో అంతరంగిక ప్రజాస్వామ్యం లోపించడం కూడా పార్టీలో చీలికకు ముఖ్యమైన కారణమయిందని శ్రీ చవాన్ అన్నారు.

"కాంగ్రెసు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ"

కొందరు నాయకులు కాంగ్రెసులోని అత్యున్నత శక్తులను స్వీకరించ వినాకరించడం జరిగిందని "వారు కాంగ్రెసును ఒక ప్రైవేట్‌లిమిటెడ్ కంపెనీగా" చేయాలని కోరారని శ్రీ చవాన్ అన్నారు.

మొన్న ఆగస్టు 25 వ తేదీన శ్రీ నిజలింగప్ప ప్రకటనను శ్రీ చవాన్ ప్రశంసించి, సమైక్యతా తీర్మానం ఆమోదించిన రోజే ఆయన జీవితంలో పెద్ద దుర్దినమని పేర్కొన్నారని అన్నారు

శ్రీ నిజలింగప్ప, ఆయనవర్గం సమైక్యతకోరలేదని దీనివలన వ్యక్తమయిందని శ్రీ చవాన్ అన్నారు.

సమైక్యంగావుండే కాంగ్రెసు వారికి బయటికి వెళ్ళివెయగలదని వారికి తెలుసునని శ్రీ చవాన్ అన్నారు.

అందుచేత వారు పార్టీని చీల్చారని అన్నారు.

మా వరం ఎప్పుడూ పార్టీలో చీలికను కోరలేదు అందుచేతనే మేము ఐక్యతను కోరే తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది. బలంతంగా వారి వి వారు చీల్చారు.

"అయితే అది మందిది ఇప్పుడు వారు దాదాపుగా వెళ్ళిపోయారు. సోషలిస్టు కార్యక్రమాన్ని ఎటువంటి అవరోధం లేకుండా అమలు జరపడానికి మార్గం సుగమమయింది" అని శ్రీ చవాన్ అన్నారు.

అసమానతలను గురించి శ్రీ చవాన్ ప్రస్తావించి. లోటంతా కష్టించి పనిచేసే వారు ప్రయోజనం పొందలేకపోవడం, తక్కువగా పనిచేసే వారు లక్షాధికారి అవుతున్నారు.

కార్మికులు పోరాడంతోనే ఈ కొద్దిమంది బాగా భాగ్యవంతులయ్యారని గుర్తించు కొనగలరని ఆయన అన్నారు

ఈ పరిస్థితిని సమూలంగా సత్వరం మార్చాలని అన్నారు.

కార్మికులే మన దేశంలో విప్లవమైన యజమానులా చేయాలని. "అప్పుడే నేను విప్లవమైన సోషలిజం వచ్చిందని విశ్వసించు తాను" అని శ్రీ చవాన్ అన్నారు.

కడచిన 20 సంవత్సరాలలో మన కాంగ్రెసులో వచ్చిన మార్పును శ్రీ చవాన్ వివరించారు. మారుతున్న శక్తుల స్వరూపం ఇటీవల సంవర్షణలో కనిపించినవని అన్నారు.

కాంగ్రెసును ప్రగతిశీలంగా చేయడానికి కొందరిని బయటికిపంపవలసి వచ్చిందని అన్నారు.

ప్రజాస్వామ్యరంగాన్ని పోత్సహించి గుర్తు సంస్థలను నిర్మించినదని కూడా వారేనని శ్రీ చవాన్ అన్నారు. గుర్తు సంస్థలు ఆర్థిక వ్యవస్థనే కాకుండా ప్రభుత్వాన్ని కూడా కంట్రోల్ చేయడానికి ప్రయత్నించాయని శ్రీ చవాన్ అన్నారు.

ఈ మొత్తం పరిస్థితి మారాలి, అదే మన ధాతకర్తవ్యం" అని శ్రీ చవాన్ అన్నారు.

జనరల్ ఇన్సూరెన్స్, దిగుమతి వాణిజ్యం జాతీయకరణకు ప్రతిపాదన

(1వ పేజీ తరువాయి)

బొంబాయిదాను ఆమోదించినట్టు తెలుస్తున్నది

ఆర్థిక తీర్మానం ముసాయిదాను ఆర్థిక వ్యవహారాల పరిశీలన సంఘం నేటి సాయంత్రం పరిశీలిస్తుంది.

పీపీపర్సుల రద్దు

వెంటనే పీపీపర్సులను రద్దుచేయాలని ఆ తీర్మానంలో సూచించారు.

జనరల్ ఇన్సూరెన్స్ జాతీయం

జనరల్ ఇన్సూరెన్స్‌ను జాతీయంచేయాలని ఆర్థిక తీర్మానంలో పేర్కొన్నారు.

టూమీలేని చిరుపేపరులు, పెన్షనర్ కుటుంబాలు, తెలంగాణకు చెందిన వారికి గృహ నిర్మాణానికి స్థలాలను యివ్వాలని కూడా పేర్కొన్నారు.

హరిజనుల పిల్లలకు ఆహారం

ఆరు సంవత్సరాలలోపు గల హరిజనులు, గిరిజనుల పిల్లలకు, నగరాలలో మురికి పేటలలో నివసించేవారి పిల్లలకు ఉచితంగా పోషకాహారం సరఫరాచేయాలని సూచించారు.

చౌకధరకు మందుల సప్లయి

ముఖ్యమైన మందులను తక్కువధరకు సరఫరాచేయాలని కూడా సూచించారు.

ఎలక్ట్రానిక్స్‌లోని పరిశ్రమలకు మరింత హెచ్చుగా స్వతంత్ర ప్రతిపత్తి, కొత్త ధరల విధానాన్ని కూడా సిఫారసుచేయడం జరిగింది.

ప్రభుత్వంలో వున్న పార్టీ నాయకుల నిరాడంబర జీవితం

ప్రభుత్వంలో అధికార పదవులలో వున్న పార్టీనాయకులు నిరాడంబర జీవితం గడపడానికి కొన్ని సూచనలను ఈ ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలన పథకం

గ్రామీణప్రాంతంలో ప్రతి సంవత్సరం పదిలక్షలమందికి ఉద్యోగవకాశాలను కల్గజేసే ఉత్పత్తి ప్రాతిపదికపై అమలు జరిపే పథకాన్ని రూపకల్పనకు అమోదించారు. 40,000 మంది సాంకేతిక నిపుణులతో ఈ కార్యక్రమంక్రింద వివిధ గ్రామాలను వుంటుంది.

మిగిలిన సమస్యలే బ్యాంకులనుకూడా జాతీయం చేయాలని ఆ తీర్మానంలో కోరారు.

వస్త్రకారు రైతులకు, అంటే మూడు ఎకరాలు సాగు భూమిగాని, లేక పది ఎకరాలు సాగుచేయని భూమిగాని కలిగినవారు రాత్రి ప్రభుత్వ హామీలో వరసతి కార్డులు యివ్వాలన్న ప్రతిపాదనను వర్కింగ్ కమిటీ వరిశీలించి, తోసివుచ్చింది.

అయితే 1970 సంవత్సరంలోపల భూసంస్కరణల అమలుకు అధిక ప్రాధాన్యం యివ్వాలని ప్రభుత్వాలను కోరడానికి వర్కింగ్‌కమిటీ నిశ్చయించింది. పదేళ్ళ ఎ. ఐ. సి. సి. సమావేశానికి ఈ విషయంలో పాటించిన అభివృద్ధిని గురించి రాష్ట్రప్రభుత్వాలు నివేదిక సమర్పించాలని కోరాలని కూడా నిర్ణయించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వత్తిళ్ళలో మేయర్, మధ్యరకం, మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలను, పాగుచేసుకొని భూములలో వ్యవసాయ ఉత్పత్తుల పెంచడానికి పరిశోధనలు కొనసాగించడానికి ప్రాధాన్యత యివ్వాలని కోరాలని కూడా కమిటీ తీర్మానించింది.

సమ్మిళ్ళ వ్యవస్థలో సమగ్రమైన మార్పులు చేస్తూ, ప్రభుత్వం ఈ క్రింది దర్యలను కూడా తీసుకోవాలని ఆ తీర్మానంలో కోరారు:

సంపద, దానం, వ్యయంపైన సమ్మిళ్ళు మరణ సుంకాలు విషయంలో సమాయంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

వ్యాపార వ్యయం పేరుతోచేసే వ్యవస్థమైన వినియోగాన్ని అరికట్టాలి.

సమ్మిళ ఎగవేతను నిరుత్సాహపరిచే దర్శనంస్థల ఏర్పాటు ఇతర లోపాలు అరికట్టాలి.

గుప్త ధనాన్ని బయటకు తీయడానికి ప్రయత్నించాలి. దొంగధనం సంపాదన పద్ధతులను అరికట్టాలి.

సమీప భవిష్యత్తులో బహుత్తరమైన, స్వయం శక్తియత ఆధారపడే పోషిస్తు భారత నిర్మాణానికి తీవ్ర దర్యలు తీసుకోవాలి వర్కింగ్ కమిటీ తంపెట్టింది.

ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిస్థితి దృష్ట్యా ఈ క్రింది కాల నిర్ణయంతో కూడిన కార్యక్రమాన్ని అమలు జరపడానికి కృషి చేయాలని ఆ తీర్మానంలో ప్రకటించారు.

1. 1970-71 బడ్జెట్టులో నూతన విధానాలను ప్రారంభించడం.

2. 1970-72 సంవత్సరాలలో నార్మల్ పరిణామాలను త్వరితంగా, నిర్ణయాత్మకంగా అమలు జరపడం.

3. 1970-71, 1971-72 బడ్జెట్టులో నూతన పోకడను ప్రవేశపెట్టాలి.

ఈ కార్యక్రమం: విధానం తొడ్పాటుతో, ప్రణాళికత్వం. కార్యకర్తలు, మాటలద్వారాను, చేతల ద్వారాను. అభివృద్ధి, స్థిరత్వంకు హామీయిచ్చి పోషణను ఇవ్వాలి నిర్మించగలిగింది కాంగ్రెసుపార్టీ ఒక్కటేనని ప్రకటనలు ఒప్పించారి.

గ్రామీణ రంగం

గ్రామీణ రంగంలో వ్యవసాయం ప్రాతిపదికగా గల పరిశ్రమలు కొనసాగేవిధ. ఇంపురిశ్రమలరంగానికి తోడ్పాటుయిందాలని. ప్రభుత్వం ప్రాధాన్యం చేయకుండ ప్రయివేటురంగంలోని దక్షిణమిల్లులను, చెరకు ఉత్పత్తిదారుల కోపరేటివ్స్‌కు అప్పగించాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

గ్రామీణ విద్యుద్దీకరణ ప్రాధాన్యతను [illegible] పెట్రోలు కొలాలకు [illegible] భూసంస్కరణలు అమలుకు అధిక ప్రాధాన్యం యివ్వాలని ప్రభుత్వాలను కోరడానికి వర్కింగ్‌కమిటీ నిశ్చయించింది. నవ్వే ఎ. ఐ. సి. సి. సమావేశానికి ఈ విషయంలో పాటించిన అభివృద్ధిని గురించి రాష్ట్రప్రభుత్వాలు నివేదిక సమర్పించాలని కోరాలని కూడా నిర్ణయించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వత్తిళ్ళలో మేయర్, మధ్యరకం, మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలను, పాగుచేసుకొని భూములలో వ్యవసాయ ఉత్పత్తుల పెంచడానికి పరిశోధనలు కొనసాగించడానికి ప్రాధాన్యత యివ్వాలని కోరాలని కూడా కమిటీ తీర్మానించింది.

సమ్మిళ్ళ వ్యవస్థలో సమగ్రమైన మార్పులు చేస్తూ, ప్రభుత్వం ఈ క్రింది దర్యలను కూడా తీసుకోవాలని ఆ తీర్మానంలో కోరారు:

సంపద, దానం, వ్యయంపైన సమ్మిళ్ళు మరణ సుంకాలు విషయంలో సమాయంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

వ్యాపార వ్యయం పేరుతోచేసే వ్యవస్థమైన వినియోగాన్ని అరికట్టాలి.

సమ్మిళ ఎగవేతను నిరుత్సాహపరిచే దర్శనంస్థల ఏర్పాటు ఇతర లోపాలు అరికట్టాలి.

గుప్త ధనాన్ని బయటకు తీయడానికి ప్రయత్నించాలి. దొంగధనం సంపాదన పద్ధతులను అరికట్టాలి.

సమీప భవిష్యత్తులో బహుత్తరమైన, స్వయం శక్తియత ఆధారపడే పోషిస్తు భారత నిర్మాణానికి తీవ్ర దర్యలు తీసుకోవాలి వర్కింగ్ కమిటీ తంపెట్టింది.

ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిస్థితి దృష్ట్యా ఈ క్రింది కాల నిర్ణయంతో కూడిన కార్యక్రమాన్ని అమలు జరపడానికి కృషి చేయాలని ఆ తీర్మానంలో ప్రకటించారు.

1. 1970-71 బడ్జెట్టులో నూతన విధానాలను ప్రారంభించడం.

2. 1970-72 సంవత్సరాలలో నార్మల్ పరిణామాలను త్వరితంగా, నిర్ణయాత్మకంగా అమలు జరపడం.

3. 1970-71, 1971-72 బడ్జెట్టులో నూతన పోకడను ప్రవేశపెట్టాలి.

ఈ కార్యక్రమం: విధానం తొడ్పాటుతో, ప్రణాళికత్వం. కార్యకర్తలు, మాటలద్వారాను, చేతల ద్వారాను. అభివృద్ధి, స్థిరత్వంకు హామీయిచ్చి పోషణను ఇవ్వాలి నిర్మించగలిగింది కాంగ్రెసుపార్టీ ఒక్కటేనని ప్రకటనలు ఒప్పించారి.

శ్రీ వై. కోటేశ్వరరావు విడుదలకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 26—గుంటూరు జిల్లాకు చెందిన ఉగ్రవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వై. కోటేశ్వరరావు డిటెన్షన్ నుంచి విడుదల చేయవలసిందిగా హైకోర్టు డివిజన్ బెంచి నేడుఆదేశించింది.

కొన్ని నెలల కిందట సత్యనారాయణ కార్యకలాపాలకు పాల్పడినవారనే నేరారోపణపై శ్రీ రావుకు ప్రివెంటివ్ డిటెన్షన్ పరుచుకింద నిర్బంధంలో వుంచడం జరిగింది.

డిసెంబర్ 28వ తేదీన ఎన్నికలు

బొంబాయి, డిసెంబర్ 26— అధికార పక్షం కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి పది మంది సభ్యులను డిసెంబర్ 28 వ తేదీన ఎన్నుకుంటారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. సుబ్రహ్మణ్యం నేడు చేసిన ప్రకటన ప్రకారం రేపు సాయంత్రం అయిదు గంటలలోగా నామినేషన్లు దాఖలు చేయవలసి వుంటుంది.

రేపు రాత్రి 9-30 గంటలతో ఉప సంహరణల గడువు పూర్తి అవుతుంది.

పోలింగ్ అవసరమైతే డిసె

నిన్నికలలో ఓటమి ఎరుగని శ్రీ జగ్‌జీవన్‌రాం

అఖిలభారత కాంగ్రెస్ భూతనాధ్యక్షులు

బొంబాయి, డిసెంబరు 26 — కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి, అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు అయిన శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఏ ప్రాంతానికి చెందినవారు? ఏ రాష్ట్రానికి చెందినవారు? అనే ప్రశ్నలు ఈరోజు పార్లమెంటులో ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చినట్లయితే, ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వడం కష్టమే అవుతుంది. ఆయన ఏ రాష్ట్రానికి చెందినవారు అనే

అజాద్ మైదాన్ వద్ద ప్రజా సంరంభం

పాటలు వాడి రూ. 125 లు సంపాదించిన యువకుడు

బొంబాయి, డిసెంబరు 25— 18 సంవత్సరాల బలరామ్ తుకారాంకు నేడు విజయంగా ఎంతో ముఖ్యమైన రోజు. కవవడి రోజుకు 2.50 రూపాయలు మాత్రమే సంపాదించుకునే ఈ యువకుడు నేడు ఆజాద్ మైదాన్ వద్ద తానుపాడ గీతాలు పాడి 125 రూపాయలు సంపాదించ గలిగాడు.

శ్రీ జగజీవన్‌రామ్ రాక కోసం ఎదురుచూస్తున్న ప్రజలను తన పాటలతో అలరించిన ఈ యువకుడు 125 రూపాయలు సంపాదించాడు.

విద్యుత్తు చెందిన విద్యా సహాయుడైన ఈ యువకుడు తలిదండ్రులను ఇద్దరు తమ్ముళ్ళను ఒక చెంబిని తన ఒక్కటితో బ్రతికిస్తున్నాడు.

కాంగ్రెసులోని రెండు వర్గాలమధ్య ఐక్యత

అధికారపక్షం కాంగ్రెసు కార్యదర్శి ఆశాభావం

బొంబాయి డిసెంబరు 25— కాంగ్రెసు లోని రెండు వర్గాలమధ్య ఐక్యతావకాశాలు లేకపోలేదని అధికార పక్షం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. డి. శర్మ పేర్కొన్నారు.

రెండు వర్గాల మధ్య ఐక్యతకు సంబంధించిన ప్రశ్నకు అయన జవాబు చెబుతూ అట్టి అవకాశం వుందని అన్నారు వారు తమ తప్పును గుర్తించి కాంగ్రెసుకి రావచ్చునని అయన అన్నారు.

"స్వాతంత్ర్య ఉద్యమంలో మేము అంతా సహకరించుటకు ఎకాభిప్రాయ్యం బోధించిన అంగీకరించాలని వారిని మేము కోరుతున్నాము" అని అయన అన్నారు.

సిండికేట్ నాయకత్వాన్ని నమ్మి రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య సంధాన వుండదని అయన అన్నారు.

"భూకమతాలపై గరిష్ఠ పరిమితి తగ్గించాలి"

ఈ విషయమై రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తాను లేఖ వ్రాసినట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 26—

అన్ని రాష్ట్రాలలోను భూ కమతాల గరిష్ఠ పరిమితిని మరింత తగ్గించాలని అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు

ఢిల్లీ పత్రికా "పీటిఐ"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అయన పై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

భూకమతాల గరిష్ఠ పరిమితిని తగ్గించడానికి కాంగ్రెసు అధ్యక్షుడుగా తాము కృషి చేయగలమని అయన చెప్పారు

వ్యవసాయం సాంకేతిక పరిజ్ఞానం పెరిగినద్యుష్యా రెండు, మూడు ఎకరాల కమతాలుకూడా లాభకరం కావచ్చునని అభిప్రాయపడుతున్నట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

ఈ ఇంటర్వ్యూలో అయన ప్రధానంగా కాంగ్రెసులో రెండు వర్గాలమధ్య సమైక్య సాధనకుగల అవకాశాలను గురించి, కాంగ్రెసు పార్టీ కర్తవ్యాలను గురించి వివరించారు.

ప్రస్తుతానికి కాంగ్రెసుపార్టీలో సమైక్యతకు అవకాశాలు లేవని అయన అన్నారు. అయితే పార్టీ విధానాలలో కార్యక్రమంలో విశ్వాసం కలవారందరు పార్టీలో చేరవచ్చునని అయన అన్నారు.

పార్టీలో సమైక్యతకు అవకాశాలు

భవిష్యత్తులో పార్టీ సమైక్యతకు గల అవకాశాలను గురించి ప్రస్తావిస్తూ సమస్యలు ప్రస్తావనకు వచ్చినప్పుడు ప్రధానిని, తదితర నాయకులను సంప్రదించిన తర్వాత "సమష్టి నిర్ణయం" గైకొనగలమని కాంగ్రెసు అధ్యక్షుడు వెల్లడించారు.

రాజకీయాల సిద్ధాంతరీత్యా తుక్కరణ ప్రారంభమైందని, అత్యుదయం శక్తులన్నీ పార్టీలో చేరాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఇతర పార్టీలతో పొత్తు

ఇతరపార్టీలతో పొత్తుగురించి ప్రస్తావించగా సిద్ధాంత పరమైన పార్టీలతో పొత్తుకు అవకాశం లేకపోలేదని అయన అన్నారు. అయితే ఈ విషయాన్ని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇంకనుమించి వివరించలేదు

భవిష్యత్తులో తన కాంగ్రెసు కార్యక్రమాలను గురించి చెబుతూ కాంగ్రెసు కార్యక్రమాలు విధానాలు ముందుకుపోవడానికి పార్టీ కార్యకర్తలను ఏర్పాటు చేయవలసిన్నట్టు కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

పార్టీ విధానాలు అమలుజరిపేటట్టు పార్టీ కార్యకర్తలు చూడవలసిన ప్రస్తుతం వున్న ప్రభుత్వ యంత్రాంగం వాటిని అమలుజరపలేదని అయన అన్నారు.

భూ కమతాలపై పరిమితి

భూ కమతాలపై పరిమితిని గురించి ప్రస్తావిస్తూ అయన ఇలా అన్నారు: భూ సంస్కరణ చట్టాలను సమీక్షించి, భూ కమతాల పరిమితిని తగ్గించడానికి అవసరమైతే చట్టాలను సవరించవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాశాను భూ కమతాల గరిష్ఠ పరిమితి జిల్లాలో అమలుకు అవకాశం వుంటే దాటిని రాష్ట్రాలు తొలగించవచ్చు."

"అధ్యయన కార్యక్రమాలలో సభ్యులందరు పాల్గొనాలి"

ఎ. ఐ. సి. సి. కి సమర్పించిన అధికార కాంగ్రెస్ కొత్త నిబంధనలలో సూచన

బొంబాయి, డిసెంబరు 26—

కాంగ్రెసు సంస్థ కమిటీల కార్యవర్గ సభ్యులు, క్రియాశీలక సభ్యులు, లెజిస్లేటర్లు ఎప్పటికప్పుడు వర్కింగ్ కమిటీ నిర్దేశించే రాజకీయ, సిద్ధాంత అధ్యయనాలలో పాల్గొనాలన్నది అధికారపక్షం కాంగ్రెసు కొత్త నిబంధనలలో ఒకటిగా వుంటుంది.

అధికార పక్షం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హనుమంతయ్య నేడు ఎ ఐ సి. సి. కి సమర్పించిన కొత్త ముసాయిదా నిబంధనలలో పైన పేర్కొన్న అంశం అతి ముఖ్యమైనదని తెలుస్తున్నది.

ఆ విధంగా అధ్యయన కార్యక్రమంలో పాల్గొనక పోవడం సంస్థకు నష్టకరమని కొన పొగిందడానికి అన్నట్టుగా పరిణమించగల కలి ముసాయిదాలో పేర్కొన్నారు.

ముసాయిదా నిబంధనలను ఎ ఐ.సి సి శేషు పరిశీలించగలదు.

ఈ నిబంధన విషయంలో ప్రతి పక్ష కాంగ్రెస్ విధానం మరొక విధంగా వున్నది క్రియాశీలక సభ్యులు కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా అధ్యయన కార్యక్రమాలలో పాల్గొనాలన్న నిర్బంధం ప్రతిపక్ష కాంగ్రెస్ నిబంధనలలో లేదు అధ్యయన తప్పనిసరి అయితే మరింత ప్రయోజనం అని ముసాయిదాలో పేర్కొన్నారు.

ముసాయిదా నిబంధనలపై ఎ. ఐ సి సి. ఎరిశీలన రేపటికి వాయిదా వేశారు. నిబంధనలు కాపీలు తమకు అందలేదని కొందరు సభ్యులు ఫిర్యాదు చేశారు. నిబంధనలపై మాట్లాడడానికి ప్రతిపాదించు ప్రవర్తిస్తున్న అనేక దృష్ట్యా నిబంధనలపై తన ప్రధాన కార్యదర్శి నివేదిక పై చర్చతోపాటు రేపు జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన చేశారు.

స్వతంత్ర పార్టీ జాతీయ సమితి సమావేశం

నేడే మద్రాసులో ప్రారంభం

మద్రాసు డిసెంబరు 26— స్వతంత్ర పార్టీ జనరల్ కౌన్సిల్ 27, 28 తేదీలలో ఇక్కడి సమావేశమై రానున్న రెండు సంవత్సరాలకు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంటుంది

ఎవరి నిరసన చేయనున్న కార్యవర్గం లేవు మొండుగా సమావేశమౌతుంది. ఆ పిమ్మట జాతీయ సమితి సమావేశం అవుతుంది.

కొత్త కార్యవర్గం ఎన్నిక ఆదివారం మధ్యాహ్నానికి ముగిసుగలదని అమ్ముకుంటున్నారు. కొత్త కార్యవర్గం అదివారం సాయంత్రం సమావేశమౌతుంది

పార్టీ జాతీయ సమితి, జాతీయ కార్యవర్గం పాలనా నిర్మాణ సమస్యలను గురించి చర్చించి రాత్రికాలు ఎన్నికలను గురించి నిర్ణయించవచ్చునని స్వతంత్రపార్టీ ప్రతినిధి కాంగ్రెసు అంటుంటే హక్కు ఏ ఏ. సి లకు వుంటుందని ప్రకటన కాంగ్రెసు మాట్లాడింది. అయితే అధికారం ఎక్కడ అధ్యక్షులకి వుంటుంది.

"భారతదేశంలో ప్రజాస్వామ్యం ఆచరణలో లేదు"

హైదరాబాద్ సభలో బాద్‌షాఖాన్ ప్రకటన

హైదరాబాద్ 26— "భారతదేశంలో ప్రజాస్వామ్యం పేరుకే మాత్రమే వున్నది ఆచరణలో లేదు." అని ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ అన్నారు.

మహాత్ము గాంధి ఆంధ్ర మహిళాసభవద్ద మహిళల సమక్షంలో ప్రసంగించారు.

"మహాత్ముగాంధి బోధనలను మరచిన ప్రజలు అయన విగ్రహాలకు పూలదండ వేసి ఏమి ప్రయోజనం" అని బాద్‌షా ఖాన్ ఎత్తిచూపారు

"శ్రీమతి సుచేతా వరాయణులు. నిజాయితీ చిత్తశుద్ధి వారి సహజగుణాలు. అటువంటి వారు సామాజిక నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టడం అవసరం. రాజకీయాధికారం నిజాయితీపరులు చేతిలో లేనినాడు భారతదేశం అభివృద్ధి చెందవలదు" అని అయన అన్నారు.

మహిళా సభ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ బాద్‌షా ఖాన్‌కు స్వాగతం చెప్పారు

బాద్‌షాఖాన్ శ్రీ దేశ్‌ముఖ్ దంపతులతో మధ్యాహ్నం విందు స్వీకరించారు.

"అధ్యయన కార్యక్రమాలలో సభ్యులందరు పాల్గొనాలి"

ఎ. ఐ. సి. సి. కి సమర్పించిన అధికార కాంగ్రెస్ కొత్త నిబంధనలలో సూచన

బొంబాయి, డిసెంబరు 26—

కాంగ్రెసు సంస్థ కమిటీల కార్యవర్గ సభ్యులు, క్రియాశీలక సభ్యులు, లెజిస్లేటర్లు ఎప్పటికప్పుడు వర్కింగ్ కమిటీ నిర్దేశించే రాజకీయ, సిద్ధాంత అధ్యయనాలలో పాల్గొనాలన్నది అధికారపక్షం కాంగ్రెసు కొత్త నిబంధనలలో ఒకటిగా వుంటుంది.

అధికార పక్షం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హనుమంతయ్య నేడు ఎ ఐ సి. సి. కి సమర్పించిన కొత్త ముసాయిదా నిబంధనలలో పైన పేర్కొన్న అంశం అతి ముఖ్యమైనదని తెలుస్తున్నది.

ఆ విధంగా అధ్యయన కార్యక్రమంలో పాల్గొనక పోవడం సంస్థకు నష్టకరమని కొన పొగిందడానికి అన్నట్టుగా పరిణమించగల కలి ముసాయిదాలో పేర్కొన్నారు.

ముసాయిదా నిబంధనలను ఎ ఐ.సి సి శేషు పరిశీలించగలదు.

ఈ నిబంధన విషయంలో ప్రతి పక్ష కాంగ్రెస్ విధానం మరొక విధంగా వున్నది క్రియాశీలక సభ్యులు కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా అధ్యయన కార్యక్రమాలలో పాల్గొనాలన్న నిర్బంధం ప్రతిపక్ష కాంగ్రెస్ నిబంధనలలో లేదు అధ్యయన తప్పనిసరి అయితే మరింత ప్రయోజనం అని ముసాయిదాలో పేర్కొన్నారు.

ముసాయిదా నిబంధనలపై ఎ. ఐ సి సి. ఎరిశీలన రేపటికి వాయిదా వేశారు. నిబంధనలు కాపీలు తమకు అందలేదని కొందరు సభ్యులు ఫిర్యాదు చేశారు. నిబంధనలపై మాట్లాడడానికి ప్రతిపాదించు ప్రవర్తిస్తున్న అనేక దృష్ట్యా నిబంధనలపై తన ప్రధాన కార్యదర్శి నివేదిక పై చర్చతోపాటు రేపు జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన చేశారు.

ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి.లతో పొత్తుకు ప్రయత్నాలు

ప్రతిపక్ష కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడు రామ్‌సుభగ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 26—

ఉత్తరప్రదేశ్ విధానసభ అసెంబ్లీలో తమ పార్టీ బలాన్ని పెంపొందించుకునే నిమిత్తం సి. ఎస్.పి., ఎస్. ఎస్ పి లతో పొత్తు కుదుర్చుకొనడానికి ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది.

లోకసభలో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా తాము ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి. నాయకులతో చర్చలు జరపదమన్నట్లు వెల్లడించారు.

అయన వేరే సాయంత్రం కొందరు ఎస్. ఎస్. పి. నాయకులతో చర్చలు జరిపారు.

ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి. ల పొత్తుతో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా పూర్తి బలంతో వున్నారని అయన అన్నారు

పార్లమెంటు బడ్జెటు సమావేశంలో తమ పార్టీ ప్రభుత్వంపై విశ్వాస తీర్మానం జరపగలదని, ప్రభుత్వాన్ని పెద్ద ఇబ్బందిలో పెట్టగలదని ప్రభుత్వ పతనానికి ప్రయత్నించ గలదని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ చెప్పారు.

బడ్జెట్ సమావేశాలు పూర్తి అయేవరకు ప్రభుత్వం కొనసాగగలదని అయన అన్నారు.

స్టూడెంట్ సమావేశాలు పూర్తి అయేవరకు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ సింగ్, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చూపి తమ పార్టీకి పెద్ద అవకాశాలున్నట్టు పేర్కొన్నారు.

ప్రధాని ప్రకటనలపట్ల నిశిత విమర్శ

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సత్వర విధిస్తామని ప్రకటనలు చేస్తున్నారని సాంఘిక, ఆర్థిక విధానాలను గురించి అమె చేస్తున్న ప్రకటనలలో ఒకదానికి ఒకదానికి సామ్యం వుండడంలేదని డాక్టర్ సింగ్ అన్నారు.

సోవియట్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాంగ్రెసు పార్టీలో చీలికకు కారణాలను గురించి, కీలక పరిశ్రమల జాతీయకరణ గురించి ప్రధాని చేసిన ప్రకటనలను అయన విమర్శించారు.

"కాస్మోలో మాట్లాడుతూ ప్యాంకులు జాతీయకరణ పరిణామం పూర్తిగా తెలిసే వరకు మిగిలిన పరిశ్రమల జాతీయకరణ గురించి ప్రభుత్వం త్వరపడబోదని ప్రధాని అన్నారు. ఎర్రమ జర్నల్ పత్రికకు ఒక దానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా అమె అలాగే చెప్పారు. అయితే తిరిగి ఇప్పుడు కీలక పరిశ్రమల జాతీయకరణ గురించి మాట్లాడుతున్నారు.

అన్ని వర్గాల ప్రజలను ఏదో విధంగా సంతోషపరచడానికే అమె ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారు. ఇటువంటి పద్ధతులవల్ల అమె కర్తవ్యదీక్ష దృఢ నిర్ణయం గురించి మనం శంకించవలసి వస్తున్నది." అని అయన అన్నారు.

పేదరికం నిరుద్యోగ సమస్యలపై యుద్ధాన్ని ప్రకటించాలని స్వయం సమృద్ధిని సాధించాలని శ్రీమతి గాంధి చేస్తున్న ప్రకటనలను, అమె ప్రభుత్వం అవలంబిస్తూ వస్తున్న విధానాలతో పొత్తు కుదరడం లేదు అని డాక్టర్ సింగ్ అన్నారు.

అమె పదవిలోనికి వచ్చిన తరువాత విదేశీ సహాయం మరింత పెరిగిందని, మొత్తం ప్రణాళిక పెట్టుబడిలో అయిందిన రెండు వంతులు విదేశాలనుంచి వస్తున్నదని ఇంకా స్వయాధారమృద్ధి ఎలా సాధ్యమని అయిన ప్రశ్నించారు.

ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యం

తమ పార్టీ మాత్రమే సమకూర్చగలదని బొంబాయిసభలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటన

బొంబాయి డిసెంబరు 25—

దేశ సమైక్యత పరిరక్షించి, ప్రజలకు ఆర్థికస్వాతంత్ర్యం కల్పించగలిగింది తమ పార్టీ మాత్రమేనని అధికార కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ ఉద్ఘాటించారు

73 వ కాంగ్రెసు మహాసభలు జరుగుతున్న ఆజాద్ మైదాన్‌లో బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, "మహా సముద్రంలో కానవస్తున్న ఈ జనసమూహం తనకు స్వాగతం చెప్పడం చూస్తే, స్వాతంత్ర్య పోరాట కాలంలో ప్రజలలో స్ఫూర్తిని నింపిన అనేక కానవస్తున్నదని అయిన అన్నారు.

"మనం రాజకీయ స్వాతంత్ర్యం సాధించినప్పటికి స్వరాజ్యం. ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్య సాధించలేదు" అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ప్రజల దీనిగతులను మెరుగుపరచడానికి స్వాతంత్ర్యం సంగ్రామం రోజుల నాటి కంటే మరింత ఎక్కువ కృషి చేయవలసి వున్నదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

దేశంలో ఒక్క పౌరుడు కూడా పేదరికంతో బాధపడకుండా చేసేవరకు ప్రజల దారిద్ర్యంపై పోరాడాలని అయిన అన్నారు.

బొంబాయి మహాసభ నూతన శకానికి నాంది కాగలదని తాను గట్టిగా అభిప్రాయపడుతున్నట్లు శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ వసంతరావు పాటిల్ స్వాగతం చదువుతూ, ఇటీవలి కాలంలో ఇంతటి బ్రహ్మాండమైన ఊరేగింపును బొంబాయి మహానగరమే కాక మొత్తం దేశమే చూడలేదని అన్నారు.

పెద్ద బాడీయం బ్యాంకులను జాతీయం చేసిన తర్వాత ప్రజలలో ఉత్సాహం పెరిగినదని, ఇదాక జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపు దానికి కార్యాచరణమని అయిన అన్నారు.

బ్యాంకులను జాతీయం చేయడంలో పాటించిన పూర్తి కారణాలేవని అయినవన్నారు.

పాత ఎగుమతి లక్ష్యమైన పోటీలను కార్యక్రమాన్ని ఇంకా అమలుజరపవలసి వున్నదని అయిన అన్నారు.

పాత్రికేయులు, ప్రభుత్వంతోను ప్రజలు పూర్తి సహకారించాలని శ్రీ వసంతరావు పాటిల్ విజ్ఞప్తి చేశారు.

స్వతంత్ర పార్టీ జాతీయ సమితి సమావేశం

నేడే మద్రాసులో ప్రారంభం

మద్రాసు డిసెంబరు 26— స్వతంత్ర పార్టీ జనరల్ కౌన్సిల్ 27, 28 తేదీలలో ఇక్కడి సమావేశమై రానున్న రెండు సంవత్సరాలకు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకుంటుంది

ఎవరి నిరసన చేయనున్న కార్యవర్గం లేవు మొండుగా సమావేశమౌతుంది. ఆ పిమ్మట జాతీయ సమితి సమావేశం అవుతుంది.

కొత్త కార్యవర్గం ఎన్నిక ఆదివారం మధ్యాహ్నానికి ముగిసుగలదని అమ్ముకుంటున్నారు. కొత్త కార్యవర్గం అదివారం సాయంత్రం సమావేశమౌతుంది

పార్టీ జాతీయ సమితి, జాతీయ కార్యవర్గం పాలనా నిర్మాణ సమస్యలను గురించి చర్చించి రాత్రికాలు ఎన్నికలను గురించి నిర్ణయించవచ్చునని స్వతంత్రపార్టీ ప్రతినిధి కాంగ్రెసు అంటుంటే హక్కు ఏ ఏ. సి లకు వుంటుందని ప్రకటన కాంగ్రెసు మాట్లాడింది. అయితే అధికారం ఎక్కడ అధ్యక్షులకి వుంటుంది.

బొంబాయి ఊరేగింపులో వింత ; విశేషాలు

